నిజం చెప్పొద్దూ, ప్రయాణాలంటే చాలా సంబరం కాదా; ముఖ్యంగా నాకు. రైలు ప్రయాణాలకు చేసే ప్రయత్నాలు ఎప్పుడూ అనుభవాలు ఈ దేహానికి, ఈ మనస్సుకి?


గుంటకల్లు జంక్షన్ ప్లాట్‌ఫారమ్ మీద

పది నిమిషాల్లో బయలు దేరుటకు సిద్ధముగా ఉన్నది.'' నిగ్రాంధికవాది మృతభాషలో [illegible] గాడు.

బోగీ వెనక ఊచ పట్టుకొని ఎక్కబోయాను.

''కంగారు పడకు. బ్యాగు ఇలాగియ్యి, బాబాయ్,''

# ప్రయాణ వైరాగ్యం వచ్చేంది



అమరావతి ఎక్స్‌ప్రెస్ కోసం వెదుకుతున్నా. అదేం జబ్బోగాని నా కళ్ళు ఒంపుసొంపుల దగ్గర ఆగి పోతుంటాయి. కాళ్ళు నడుస్తుంటాయి. రైలు ముందుకి, పొగ వెనక్కి అన్నట్టుగా ఉంటుంది నా అవస్థ.

''గుంటూరు వెళ్ళే అమరావతి ఎక్స్‌ప్రెస్

శంకరశాస్త్రి వీణలా వినిపించాయి మాటలు. అదో మెరుపు తీగ.

బాబాయ్‌... ఎంత మాట. చెంపలు నెరిస్తే కళ్ళజోడు పడితే అంత ఘోరంగా పిలిచెయ్యడమే?

ఉడుకుమోతుతనం ఒప్పు మిర్రున చూస్తూ ఎక్కుతుంటే కాలికింద సంచె చెంగు అడ్డం పడి,

వెనక్కి తోసినట్టు పడబోయాను. మెత్తని చేత్తో గట్టిగా పట్టి ఆపింది ఆ అరవింద.

తన చూపులతోనే రైలెక్కులో అనుసర్తుణ్ణి చేసింది.

'బలే అదృష్టవంతుడురా బాబాయ్ గారు' ఒక కుర్రకుంక కామెంట్.

గొప్పగా సీరియస్సై పోయా.

''థాంక్సైనా చెప్పకుండా కోపమొకటా? ఓయ్! బాబాయ్ అన్నాననా?'' కళ్ళు తమాషాగా ఎగ రేస్తుంటే కోపం పోతుంది. బింకంగా'' ఆ'' అని సున్నితంగా కసిరాను.

''నీ సీటు నెంబరెంత, బాబాయ్?'' కొద్దిగా వూగుటా అడిగింది.

''నీ పక్క నెంబరే, పిల్లా.'' చిలిపి కోరిక కలగలి సిన చూపుల్ని విసిరాను.

''నాది పక్క (బెర్తు) గాదు, బాబాయ్. కూర్చు నేది.'' వెక్కిరించింది.

''నంబరు నలభై ఏడు ఎక్కడ చెప్మా?'' కళ్ళజోడు సవరించి ముందు కడుగెట్టాను.

'అరె, ఇద్దరం ఎదురెదురే. నాది నలభై యారు' అంటూనే అటు నడిచింది హంస.

ఆ పొడుగాటి జడని, ముక్కుల్ని మురిపించే పువ్వుల్ని, అల్లరిగా వూగే ఆ జడకుచ్చుల్ని చూపులనే చేతుల్తో తడిమేస్తున్నా.

'ఈ చొరవ, ఈ పరస నాకు వింతగా ఉంది. పూర్వ జన్మలో నాకు మరదలా! ఆ ప్రవరాఖ్యుని పాలిటి వరూధిని కాదుగదా? అయితే నేనంత పద హారణాల వణ్ణికాను—మాయా ప్రవరుణ్ణి. ఛాన్సి వ్వాలే కాని.'

అవునూ, మా వూరి వారెవరూ ఈ రైల్లో లేరు గదా. చూసి, కొంపదీసి మా గయ్యాళికి చెప్పడా? గడప దాటి అడుగెట్ట నివ్వదే.

నిజం చెప్పొద్దూ, నేను నిద్దర్లో ఉండగా నా బ్యాగు పుచ్చుకుని ఏ స్టేషన్లోనో దిగిపోదుగదా! అసలే బాబాయి నంటూంది. మా మనిషే దిగు లెట్టుకుంటారు. జాగ్రత్తగా ఉండడం మంచిది.

ఛ.. ఛ.. ఇలాంటి అసహ్యమైన శంకలు పుడు తున్నాయే?

పాపం, తోడెవరూ లేక ఆత్మ రక్షణకోసం చను వుగా ఉందేమో?'

నే నెప్పుడు కూర్చున్నానో... పాంబాటు—[illegible] బెట్టిందో, ఎంత సేపటి నుండి ఆమెని గమనిస్తు న్నానో తెలీదు.

''బాబాయ్, దిష్టి తగులుతుంది. అలాచూడకు మరి'' అంటూ రెండు చేతుల్లో ముఖాన్ని కప్పుకుంది. ఎరుపెక్కిన బుగ్గలు కనిపించనీయకుండా.

పాతికేళ్ళ ఈ నెరజాణ కెన్ని తెగలు?

నలభై ఏళ్ళ వయసున్న ఈ గుండె కెన్ని సెగలు?

రమణీ ప్రియ కుబడేసరికి కవిత్వం పుడు తుందనుకుంటా.

తన బాస్కెట్‌లోంచి బ్రెడ్ స్లయిసు తీసి, జామ్ పూసి ఇచ్చింది. ఆ వ్రేళ్ళనే తినే ద్దామనే కసిని చంపాను.

"ఏ వూరు మీది?" ముక్క కొరుకుతూ పెదవి అంటిన జామ్ చప్పరిస్తూ అడిగాను.

"మన వూరే."

"పేరు!"

"సత్య!"

ఎంత హాయిగా చెప్తూంది. గడుసరి పడుచు పిరి.

ఇంతలో ఈలలూ, కేకలూ, ఏవేవో విచిత్ర ధ్వనులూ పిక్నిక్ పార్టీ లాగ బోగీలో కెక్కారు— కాలేజీ స్టూడెంట్స్ గబోలు.

వాళ్ళు ఖాళీగున్న సీట్లపై సూట్ కేసులు దబదబా పారేశారు.

"కలరేమన్నా ఉందా?" అనుకుంటూ కళ్ళు పిట్లోంచి చూస్తూ వచ్చి, సత్యని చూడగానే "హండ్రెడ్ కాండిల్ బల్బులోయ్" అని కెవ్వున అరిచాడు.

మిగిలిన ముగ్గురూ వచ్చి కూర్చున్నాక "గురువుగారూ, ఈ సీట్లు ఖాళీయే కదా" అని అడిగాడొకడు.

"హండ్రెడ్ కాదురా—థౌజండురా, బాబూ." సణుగుతున్నాడు. ఫక్కున నవ్వుతున్నారు.

"ఇదేం బాగోలేదు. సరసాలు లన్ని చోటెది. కూతలూ అవీ పనికిరావు" విసుక్కున్నాను.

ఒకడు టోపీని తీసి, వంగుని, రెండు చేతులూ జోడించి "అయ్యా, గురూజీ, మేమూ గొప్ప సంసారులం సార్. మీ క్వాలిటికి ఖరీదు రానివ్వం. మా భక్త బృందం తరపున హామీ ఇస్తున్నాం" అంటూ పక్క వాడితో "ఒరేయ్, ఆపిల్స్ వీరికి సమర్పించండి" అంటూ తీసుకుని సత్య కివ్వబోయాడు.

నేను ఆపిల్ లాక్కున్నట్టు తీసుకుని "ఆ పాటలు పనికి రావు" అని కోపగించుకుని సత్య కిచ్చాను.

ముగ్గురు పిల్లలు, భార్య, పెట్టె, బెడ్డింగ్‌తో ఒకాయన వచ్చి సీట్లు తనవే నన్నాడు.

'హమ్మయ్య. వీళ్ళ పీడ విరగడవుతుందనుకుంటే ఈ మూక వచ్చి పడిందే.' ఫర్‌గెటివ్ తీసుకున్న వాడిలా అయిపోయాను.

"ప్లీజ్. మీరు మా సీట్లలో కూర్చుందురు కానీ, పదండి" అంటూనే ఆ పెట్టె, బెడ్డింగు తీసుకుని అక్కడికి కెళ్ళాను.

కాదంటే వాళ్ళేం చేస్తారో నని కిమ్మనకుండా అనుసరించాడు ఆ పెద్దమనిషి.

"సత్యా, వాళ్ళతో చనువుగా ఉండకు. అసలే రోజులు బాగాలేవు. మాటాడావా, చొరవ చేస్తారు. వెకిలి వేషాలు వేస్తారు. ఆఁ."

గుసగుసా చెప్పాను. వాళ్ళు వింటే నన్ను ముప్పు తిప్పలు పెడతారని జంకాను.

నన్ను చూసి వడీ వడీ నవ్వింది. పైట జారింది. అయినా చూసుకోలేదు.

మంచి కోసం చెపితే హేళనగా నవ్వుతుందేం? అయ్యో, వాళ్ళొస్తే అలికి దవుతూంది. పైట వేసుకోదేం? [illegible] కానీ మనస్సులో అలాగే చూస్తూండే నారి అనిపిస్తూంది.

ఎదిరించే స్టూడెంటుని నిగ్రహించుకోలేని నిస్సహాయ బడుగుతులులా చూస్తున్నా.

"కుర్రాళ్ళొస్తారు. పైట సర్దుకో." బలవంతంగా చూపులు తిప్పుకో బోయాను. కానీ పైట మరోచేత్తో పట్టుకుని జాకెట్టును సవరించేసు కుంటూంది. కింది పెదవిని పంట నొక్కి పట్టి ఓరకంటితో నన్ను గమనిస్తూంది.

'ప్చ్! సత్య కాదు ఇది—వరూధిని.' మరోసారి అనుకున్నా. మాటలు రావడం లేదు.

వాళ్ళొస్తే అలికిడికి పైట వేసుకుంది. ముందున్న కుర్రాడు చూసి, 'హతవిధీ ఎంత చాన్సు పోయిందిరా?' అని నీరసంగా కూలబడ్డాడు.

ముగ్గురూ పక్కన చేరి ఆదుర్దాగా అడుగుతున్నారు కారణం.

"గురువుగారు చాలా అదృష్టవంతులురా." ఆ ప్రశంస నాకు గర్వంగా, నన్ను వసికట్టేశారే అనే బాధ సమానంగా పోటీ పడుతున్నాయి.

పది నిమిషాల్లో బయలుదేరుతుం దనుకున్న

రైలు వెళ్ళిపోతూంది. చిన్న స్టేషన్లు దాటి పోతున్నాయి.

"అన్నాయ్ అన్ని రోజులూ మనవి కావు. నేనుగాబట్టి సరిపోయింది. మరొకద్దైతే..."


ఎలా చెప్పాలో తెలియలేదు!

"ఇంత రైల్లో ఇందరి మధ్య నా చెయ్యిగూడా ఎవడూ పట్టుకోలేదు. చెప్పు తీసుకుకొడితే రైల్లోంచి దూకి ఆత్మహత్య చేసుకుంటాడు. అలా జడవకండోయ్!" అసలే పెద్ద కళ్ళేమో విచిత్రంగా వీరనారిలా, అన్నంత పని చేసేలా కనబడింది.

"ఒంటరిగా... ఆడది... అందులోనూ అర్ధరాత్రి... వూఁ హూఁ నాకేం నచ్చలేదు.' తల అడ్డంగా వూపుతున్నా.

"మీవంటి బాబాయ్‌ఉండగా భయమెందుకూ?"

"అదిగో మళ్ళీ..." బుంగమూతి పెట్టాను. కిసుక్కున నవ్వింది.




ఎక్స్‌ప్రెస్ అర గంటకి స్టార్టయింది.

సత్యని వాళ్ళ కుటుంబ విషయాలు అడిగాను.

"మా నాన్నగారు రిటైరై పోయారు. కుటుంబాన్ని పోషించేందుకు మగ పిల్లలు చేతి కంది రాలేదు. బి. ఏ. పాసయ్యాను. ఇంటికి నేనే పెద్ద. బావుగారా, మామయ్యగారా పక్క ఇళ్ళలో ఉండడంతో అందరితో క్లోజుగా తిరగడంతో చనువు, చొరవ పెరిగాయి. ఆ అలవాటు అడ్డు పెట్టే వాళ్ళు లేక, ఇబ్బంది రాక నిర్భయంగా ఉంటున్నాను. గుంటూరులో ఇంటర్వ్యూకి వెడుతున్నా. కాలక్షేపం అవుతుందని, మీరు మంచి పెద్దమనిషి తరహాగా ఉండడం చూసి అలా ప్రవర్తించాను. ఏమనుకోకండి" అంది తల వంచుకుని

నన్ను పొగుడుతూంటే... ఏం చెప్పడా... మబ్బు లేసింది.

సినిమా విషయాలు మాట్లాడుకుంటూ కుర్రాళ్ళు మా సంగతి పట్టించుకోలేదు.


రివ్వున సుడిగాలి దూసుకొచ్చినట్టు నా వయసు వాడే వచ్చి, పరకాయించి అందర్నీ చూస్తూ కూర్చున్నాడు. నా ఎదుట సీట్లో సత్యకి కొంత దూరంగా.

"రాత్రంతా ప్రయాణం ఎలాగా, భగవంతుడా, అనుకొంటుంటే మీవంటి మిత్రుల్ని ప్రసాదించాడు. నమస్కారం." చేతులు జోడించేడు, పరిచయస్తుడిలా నవ్వేస్తూ. అనవసరంగా జోక్యం కలిగించుకున్నాడు.

పానకంలో పుడకల్లా వీళ్ళతో వేగుతుంటే దూలంలా అడ్డమొచ్చాడు.

"మాకే ఇరుకు. మళ్ళీ మీరొకరూ!" తీవ్రంగా విసుక్కున్నాను.

"పై బెర్తు వాళ్ళకి క్రింద సీటొకటిస్తారు. వాళ్ళేలాగూ పడుకున్నారు. స్వంత సీటులా తగవులాడుతావేమయ్యా. కాస్సేపటికి చూడండి. బ్రెటిన్ ప్రక్కన గూడా దుప్పట్లు పరుచుకుని పడుకుం




టారు. ఏం చేస్తాం. నిద్ర సుఖమెరుగదని...''

ఉపన్యాసం వినలేక చెవులు మూసుకున్నాను.

''వడుం వాలుద్దామంటే లేకపోయిందని...'' నసుగుతున్నాను.

''కాళ్ళు తెచ్చి నా ఒళ్ళో పెట్టుకోండి. నా కష్టం తరం లేదు, మహానుభావా. మీ బాధ దేనికో!''

''హారినీ! నా బలహీనత వీడూ కనిపెట్టాడన్న మాట.'' లోలోపల బాధ పడుతున్నాను.

మరెందుకు వంగున్నాడో కాళ్ళు లాక్కుని ఒళ్ళో నిజంగా పెట్టుకుంటాడని గబుక్కున ముడుచుకు కూర్చున్నా.

ఏదో అగ్గిపుల్ల తీసుకుని చెవిలో తిప్పుకుంటు న్నాడు. ఆ వంకతో చెయ్యి ఆ పిల్లని తాకేలా ఆడిస్తున్నాడు. వీడి కిదేం పైత్యం. ఈ పిల్ల వయస్సు కూతురుండొచ్చు. పిల్ల చేతికి తగిలే ఏం వస్తుందో...వెధవ బలహీనత. అసహ్యించు కుంటున్నాను.

ఇంతకీ నేను 'అనీజీ' గా ఫీలవుతున్నది సత్య గురించే అనుకొని నన్ను కించపరచుకోలేకపోయాను.

'తప్పులెన్నువారు తమ తప్పు లెరుగరు...' గుర్తొచ్చాడు వేమన.

కుర్రాళ్ళ నెలా రెచ్చగొట్టాడో కాని, వాళ్ళని పేకాటలోకి ఆహ్వానించాడు, శకునికి అపరావ తారంలాగ.

పౌరుషంగా కుర్రాళ్ళు 'బెట్' కాశారు.

''సోమనాథంపేరు మొత్తం రాయలసీమకే తెలుసు, పేకాటలో తనంత మొనగాడు లేడని. ఇక ఆడవాళ్ళ పేరు వేరే చెప్పాలా?'' దబాయిస్తున్నాడు ఆ పెద్దమనిషి.

''ఆ మాటకి నే నొప్పుకోను. పేకాటలో నన్ను మించిన వాళ్ళు ఆంధ్రాలోనే లేరు. మిమ్మల్నందర్నీ చిటికెలో గెలుస్తా. ఛాలెంజి.''

సత్య ప్రతిజ్ఞకి అందరికీ పౌరుషం వచ్చింది.

'సై' అంటే 'సై' అనుకున్నారు.

సోమనాథం కొత్త పేక తీశాడు.

సీటుక్రింద ఎవరిదో పెట్టె మధ్యకి లాగి తన టవల్ పరిచాడు.

నిజం చెప్పొద్దూ, నాకూ పౌరుషం వచ్చింది.

ఫైవ్—టెన్స్ అన్నా వెనుదీయలే దెవరూ.

సోమనాథం కార్డ్సు పంచాడు.

ఆట రెండు రౌండ్సు పూర్తయ్యేసరికి నంద్యాల వచ్చింది. కాఫీలు తెప్పించారు. తీసుకొని మళ్ళీ ప్రారంభించాము. డీల్ షోలన్నీ సత్యకి. కార్డ్సు షోలన్నీ మాకు. కౌంటు డబ్బులన్నీ సత్యకి. డ్రాపుల చిల్లరంతా మాకు.

దానికి ముఖ్య కారణం మా వీక్‌నెస్సులే.

సత్య వాలు చూపులకి, కట్ చేసే జోకులకి అరజారిన పయ్యెదకి, ఎన్నో ఫోజులకి, మరెన్నో మోజులకి పడుతూ, పడుతూ పడుతూనే ఉన్నాం.

తెల్లగా తెల్లారి అరయ్యేసరికి మరవరావుపేట చేరింది రైలు. ఎర్రబడిన కళ్ళతో మత్తుగా ఒళ్ళు విరుచుకుంటున్న సత్యని అన్ని ఆంగిల్సు నుంచి కెమెరా మెన్‌ల మల్లే చూశాం.

కాస్సేపు రెస్టు తీసుకుంటానని మధ్యం వాల్చేసింది. జేబులు డొల్ల చేసుకుని రాత్రంతా నిద్ర లేక నీరసాలొచ్చి కునుకు పట్టింది—అందరితో పాటు నాకూను.

ఉలికిపాటుగా మెలుకువ వచ్చేసరికి రైలు వినుకొండ దాటేసింది. ఎదురుగా సీటు ఖాళీ. సత్య లేదు.

వెంటనే నా బ్యాగు కోసం చూశా. భద్రంగా ఉంది. పక్క వాళ్ళు సూట్‌కేసులు చూశా. అన్నీ అలాగే ఉన్నాయి. నా అనుమానానికి నాకే నవ్వు వచ్చింది.

ఆమె ఎక్కడిదో మధురంగా ఊహాల ఉయ్యాల లూపిన నా మనసే ఇలా శంకించిందా?

కుర్రాళ్ళు లేచి ఎవరికి వాళ్ళు ఎక్స్‌ప్రెస్ నాళ్లు ల్లాంటి ముఖాలతో బోగీ అంతా సర్వే చేశారు. దేవీ దర్శనం కాలేదు.

''గురూగారూ! మీ పాప ఏది?'' దాచుకోలేక అడిగారు. ఆ మాటల్లో ఎంత హేళన!

ఎక్కడో దిగి పోయుంటుంది. 'టాటా' చూస్తూ చెప్పాను. సోమనాథం లేస్తూనే ఖాళీ సీటు చూసి ''సత్యాదేవి ఏది?'' అని ఆరా తీస్తున్నాడు.

''మీకూ అనుమానం వచ్చిందా?'' కుతూహలంగా అడిగాను.

''అవును, సర్. దొంగతనాలు చాలా వింతగా జరుగుతున్నాయి. మనతో సరదాగా ప్రయాణం చేస్తూనే, మన కునికిపాటులో మన సామాను పుచ్చుకుని ఏ స్టేషన్లలో, దిగిపోతారు. ఇహ అంతే సంగతులూ పోలు. తలకి మఫ్లర్ చుట్టి చేతులు కట్టు కుని కూర్చున్నాడు.

''బాబూ, దొంగతనం మాట దేవు డెరుగు. నీ దయవల్ల నాకు తలొకరికి మప్ఫయ్యో, నలభయ్యో వదిలింది. నిద్రలేమి, ధన నష్టం, ఆకలి అన్నీ కలిసి మంటగా మాటల్లోకి మారి అసహ్యతని ప్రదర్శించ జేశాయి.

''నా కేం తెలుసు చెయ్యి తిరిగిన మనిషని. అయినా ఆడన్న వాళ్ళని రెచ్చ గొట్టే దించాలా కట్టుకున్న బట్టలతో సహా వదులుకు పోతారు. ఆ రూపాలు తప్పేం. తిన్నాం. అయినా చూస్తున్నాగా దాని చూపులకీ వాటికీ మీ రందరూ చిత్తయి పోయారు. నిగ్రహించుకున్నా కాబట్టే నా కో పలబ్లై వచ్చాయి.'' అదీ తమాషా అన్నట్టు కదిలి కదిలి సోమనాథం నవ్వుతుంటె కించ పడ్డాను.

''బలే దెబ్బ కొట్టారు, సార్'' మెచ్చుకున్నాడు తప్పొప్పుకుంటూ ఒక కుర్రవాడు.

''మన బలహీనత ఎదుటి వాళ్ళు వేలెత్తి చూపిస్తే మనస్సులో అంగీకరిస్తూ పైకి బుసలు కొడతాం. అది మన నైజం' అనిపించింది నాకు.

'రైలు ఎందరినో కలుపుతుంది. ఎవరి గమ్యం వస్తే వారిని విడగొడుతుంది. రైలు పట్టాల సంకేతమదే. రైలు వాటికి వారధిలా అవుతుందే కాని ఏకం చెయలేదు. యాదృచ్ఛికంగా కలవాలే తప్ప వేరే కలుసుకోం.'

గుంటూరు పట్టణంలో భవనాల్ని చూస్తూ ప్రయాణ వైరాగ్యాన్ని వేదాంతధోరణిలో చెబుతున్నా. స్టేషన్లో రైలు ఆగిన తరువాత ఎవరి దారిన వాళ్ళు విడిపోయాం. అందరి మనస్సుల్లో. . . సత్య.

* * *

ఒక వారం గడిచింది.

బెంగుళూరు వెళ్ళే పని తగిలి, గుంతకల్‌లో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ ఎక్కాను.

పంజాబీ డ్రెస్సులో 'సత్య?' ఒక సీటులో కూర్చుని సలభయ్యేళ్ళ శేట్‌తో మాట్లాడుతూంది స్వచ్ఛమైన హిందీలో.

మరో ఇద్దరు యువ శేట్‌లు ఆసక్తిగా వింటూ మాటలు కలుపుతున్నారు.

ఆమె 'సత్య' అవునా, కాదా అని సందేహించేం తగా హావ భావాలు కనబడ్డాయి. నన్ను గుర్తు పడు తుందేమోనని తప్పుకున్నాను. దగ్గరగా చూసినా ఎదురుబొట్టు పెట్టించింది.

రైలు ధర్మవరం స్టేషన్ దాటింది.

సోమనాథం గొంతులా వినబడింది. పేకల చప్పుడు.

దబ్బపండు లాంటి సోమనాథం గుజరాతీ మార్వాడీ శేట్ బాబులా ఉన్నాడు.

హిందీని చెడా మడా వాగేస్తున్నాడు.

అదీ పేకల గురించే.

నిజం చెప్పొద్దూ, నిర్ఘాంత పోయాను. ఇది వ్యాపారమా? మోసమా? ఏమో? ✱